TGTEL/26/A4015

తెలంగాణ మంజీరా

సామాన్యుని చేతిలో అక్షర అస్త్రం తెలంగాణ మంజీరా

హైదరాబాద్ 02 ఎడిటర్ : సత్యనారాయణ 9 శుక్రవారం అక్టోబర్ 2026 పేజీలు 4 సంపుటి:01 సంచిక : 153 తెలుగువారి పత్రిక..... మీ కోసం

రిపోర్టర్లు కావలెను
తెలంగాణ మంజీరా
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న
తెలంగాణ మంజీరా
మీకు సరైన వేదిక... అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది.
98496 38320

బెంగాల్, బీహార్ తర్వాత తెలంగాణను టార్గెట్ చేస్తున్నారు: మహేశ్ గౌడ్

- మోదీ ప్రభుత్వంపై పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ తీవ్ర ఆరోపణలు
- బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై 92 లక్షల ఓట్లు తొలగించాయని వ్యాఖ్య
- ప్రజాస్వామ్యాన్ని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఖూనీ చేస్తున్నారని ఆగ్రహం

తెలంగాణ మంజీరా అక్టోబరు 8

తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై ఏకంగా 92 లక్షల ఓట్లను తొలగించాయని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆరోపణలు చేశారు. కేంద్రంలో అధికారంలో ఉండటానికి మోదీ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని, ప్రజలు ఇప్పటికైనా మేల్కోవాలని ఆయన పిలుపునిచ్చారు. లోక్‌భవన్ వద్ద మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మహేశ్ గౌడ్ మండిపడ్డారు. దేశవ్యాప్తంగా యథేచ్ఛగా ఓట్ల చోరీ జరుగుతోందని ఆరోపించారు. “బీహార్, పశ్చిమ బెంగాల్ తర్వాత ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం తెలంగాణను టార్గెట్ చేసింది. మోదీ, అమిత్ షా పాలనలో గత 12 ఏళ్లలో ప్రజలకు ఏమైనా మేలు జరిగిందా అని ఆలోచించుకోవాలి” అని ఆయన అన్నారు. తాము ప్రజాస్వామ్యబద్ధంగానే నిరసన తెలుపుతున్నామని స్పష్టం చేశారు.

రైతులకు బేడీలా

కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు ఆగ్రహం

- జూరాల నీటి కోసం ఆందోళన చేసిన రైతులపై కేసులు నమోదు
- ప్రభుత్వ చర్యపై తీవ్రంగా మండిపడ్డ మాజీ మంత్రి హరీశ్ రావు
- ఇది ప్రజా పాలన కాదు, ప్రజా పీడన అంటూ విమర్శలు
- రైతులపై కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్
- లేదంటే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక

తెలంగాణ మంజీరా అక్టోబరు 8

పంటలు కాపాడుకునేందుకు జూరాల ప్రాజెక్టు నుంచి నీరు విడుదల చేయాలని ఆందోళన చేసిన రైతులపై పోలీసులు కేసులు నమోదు చేశారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా మండిపడ్డారు. ఇది ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని, అత్యంత హేయమైన చర్య అని విమర్శించారు. ఈ మేరకు ఆయన ‘ఎక్స్’ ఖాతా వేదికగా స్పందించారు.“కళ్ల ముందే ఎండుతున్న పంటలకు నీరివ్వమని అడిగిన రైతులపై కేసులు పెట్టడం సిగ్గుచేటు. రేవంత్ రెడ్డి పాలనలో రైతుల చేతులకు బేడీలు వేయడం, పోలీస్ స్టేషన్లలో కేసులు పెట్టడం పరిపాటిగా మారింది” అని హరీశ్ రావు విమర్శించారు. వారి చేతగానితనం వల్ల పంటలకు నీరందకపోతే, కడుపు మండి నిలదీసిన రైతులపై అక్రమ కేసులు బనాయిస్తారా? అని ప్రశ్నించారు. కృష్ణాలో నీటి ప్రవాహాలు ఉన్నప్పుడు నీటిని లిఫ్ట్ చేయకుండా ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం వహించి, ఇప్పుడు రైతులను శిక్షిస్తున్నారని ఆరోపించారు.“ఇది ప్రజా పాలన కాదు. ప్రజా పీడన. తప్పు ప్రభుత్వం చేస్తే శిక్ష రైతులు అనుభవించాలా?” అని హరీశ్ రావు నిలదీశారు. రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

ఓటు హక్కు ఉన్నవారు, ఓటు చోరీకి గురైన వారు అంటూ దేశాన్ని రెండు వర్గాలుగా

విభజించారు

- ఓటమి భయంతో పేదల ఓట్లు తొలగించేందుకు బీజేపీ కుట్ర అంటూ రేవంత్ ఫైర్
- ఢిల్లీలో ఇండియా కూటమి నిరసనలో పాల్గొన్న సీఎం రేవంత్
- ప్రపంచంలోనే అతిపెద్ద ఓటు హక్కు హరణకు బీజేపీ ప్లాన్ అంటూ ఆరోపణలు
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్
- ఓట్లు తీసేస్తే రేపు రిజర్వేషన్లు కూడా తీసేస్తారని హెచ్చరిక

మిగతా 2 లో

ఐటీ దిగ్గజ కంపెనీలపై అమెరికా కొరడా..

గ్రీన్ కార్డు ప్రక్రియ నిలిపివేత!

తెలంగాణ మంజీరా అక్టోబరు 8

హెచ్-1బీ వీసాదారుల గ్రీన్ కార్డు ప్రక్రియపై ట్రంప్ సర్కార్ కీలక నిర్ణయంమైక్రోసాఫ్ట్, అడోబ్‌తో పాటు ఇన్ఫోసిస్, టీసీఎస్ వంటి భారత ఐటీ కంపెనీల సస్పెన్షన్పెర్మ్ సర్టిఫికేషన్ కార్యక్రమం నుంచి ఈ కంపెనీలను నిలిపివేస్తున్నట్టు ప్రకటనఅమెరికన్ ఉద్యోగులను తొలగించి విదేశీయులను నియమించుకుంటున్నారని ఆరోపణప్రస్తుత హెచ్-1బీ వీసాలపై ప్రభావం లేదు, కానీ గ్రీన్ కార్డు దరఖాస్తులు నిలిపివేతఅమెరికాలో పనిచేస్తున్న వేలాది మంది విదేశీ ఉద్యోగులకు, ముఖ్యంగా భారతీయులకు ట్రంప్ ప్రభుత్వం భారీ షాక్ ఇచ్చింది. హెచ్-1బీ వీసాలపై పనిచేస్తున్న ఉద్యోగులకు శాశ్వత నివాసం (గ్రీన్ కార్డు) కల్పించే ప్రక్రియలో కీలకమైన ‘శాశ్వత కార్మిక ధ్రువీకరణ (పెర్మ్)’ కార్యక్రమం నుంచి మైక్రోసాఫ్ట్, అడోబ్‌తో పాటు పలు భారత ఐటీ దిగ్గజ కంపెనీలను సస్పెండ్ చేస్తున్నట్టు గురువారం ప్రకటించింది. ఈ జాబితాలో కాగ్నిజెంట్, ఇన్ఫోసిస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), విప్రో, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, క్యాప్‌జెమినీ వంటి ప్రముఖ సంస్థలు ఉన్నాయి.ఈ నిర్ణయంతో అమెరికా కార్మిక శాఖ ఇకపై ఈ కంపెనీల నుంచి కొత్త పెర్మ్ దరఖాస్తులను స్వీకరించదు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను కూడా పరిశీలించదు. అయితే, ఈ చర్యల ప్రభావం ప్రస్తుత హెచ్-1బీ వీసాలపై ఉండదని, కేవలం గ్రీన్ కార్డు మంజూరు ప్రక్రియపైనే ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. ఈ కంపెనీలలో పనిచేస్తున్న విదేశీయులు గ్రీన్ కార్డు పొందడం ఇకపై దాదాపు అసాధ్యంగా మారనుంది.ఈ సందర్భంగా అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ మాట్లాడుతూ, ముఖ్యంగా మైక్రోసాఫ్ట్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. “అమెరికాలో ఈ వ్యవస్థను మైక్రోసాఫ్ట్ కంటే ఎక్కువగా ఎవరూ దుర్వినియోగం చేయలేదు. ఆ సంస్థ సుమారు 6,000 మంది అమెరికన్ ఉద్యోగులను తొలగించి, దాదాపు 6,300 హెచ్-1బీ వీసాలు, 3,000 గ్రీన్ కార్డులు పొందింది. ఇది అమెరికన్ల స్థానంలో విదేశీ బానిసలను నియమించుకోవడమే” అని ఆయన తీవ్రంగా వ్యాఖ్యానించారు.కార్మిక శాఖ కార్యదర్శి కీత్ సోండర్‌లింగ్ మాట్లాడుతూ, 2009 నుంచి ఈ కంపెనీలు దాదాపు 30 లక్షల మంది విదేశీ కార్మికుల కోసం దరఖాస్తు చేసుకున్నాయని, వాటిలో 2,30,000 హెచ్-1బీ వీసాలు, మిగతా 2 లో

ఏపీకి పెట్టుబడుల వెల్లువ..

రూ.22.6 లక్షల కోట్లు సమీకరించాం: సీఎం చంద్రబాబు

- నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖలో 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు
- గ్లోబల్ ఇన్వెస్టర్లను సదస్సుకు హాజరు కావాలని ఆహ్వానించిన సీఎం చంద్రబాబు
- జూన్ 2024 నుంచి రూ. 22.6 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు వచ్చాయన్న సీఎం
- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు
- రాష్ట్రంలో 7.1 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యమని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి



తెలంగాణ మంజీరా అక్టోబరు 8

ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ‘ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్’ నుంచి ‘స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్’ దశకు ఏపీ మారుతోందని, ప్రపంచ పెట్టుబడిదారులకు ఇదే సరైన సమయమని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని ఆయన గ్లోబల్ ఇన్వెస్టర్లను ఆహ్వానించారు.గురువారం ఢిల్లీలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి చంద్రబాబు ఈ సదస్సు కర్టెన్ రైజర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూన్ 2024 నుంచి ఇప్పటివరకు రాష్ట్రానికి రూ. 22.6 లక్షల కోట్ల విలువైన 714 ప్రాజెక్టుల రూపంలో పెట్టుబడులు

మిగతా 2 లో

ఇరాన్‌తో యుద్ధం, చమురు ధరలపై

ట్రంప్ సంచలన ప్రకటన..!

ఇరాన్ తో జరుగుతున్న యుద్ధం, అంతకంతకే పెరుగుతున్న చమురు ధరల వ) పై అమెరికా అధ్యక్షుడు (ఖూ డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధం త్వరలోనే ముగుస్తుందని చెప్పారు. యుద్ధం ముగిసిన వెంటనే అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు భారీగా పడిపోతాయని అంచనా వేసినట్లు తెలిపారు. ఇరాన్ అణ్వాయుధం పొందకుండా అడ్డుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టంచేశారు.టెక్సాస్‌లోని శాన్ ఆంటోనియోలో జరిగిన రిపబ్లికన్ పార్టీ ప్రచారసభలో ట్రంప్ మాట్లాడారు. ఇరాన్ అణు ముప్పును ఎదుర్కొనేందుకు తమ ప్రభుత్వం తీసుకున్న సైనిక చర్యలను ఆయన సమర్థించుకున్నారు. అమెరికా సైనిక చర్యలు త్వరలో ముగిసే అవకాశం ఉందని సంకేతాలిచ్చారు. తాము త్వరలోనే ఇరాన్‌తో యుద్ధం నుంచి బయటకు వస్తామని, ఆ తర్వాత చమురు ధరలు అమాంతం కిందకు పడిపోతాయని అన్నారు. యుద్ధం కారణంగా చమురు ధరలు పెరిగాయన్నది వాస్తవమే అయినా ఊహించినంతగా పెరగలేదని చెప్పారు

ఓటు హక్కు ఉన్నవారు, ఓటు చోరీకి గురైన వారు అంటూ

దేశాన్ని రెండు వర్గాలుగా విభజించారు

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ మంజీరా అక్టోబరు 8

ఓటమి భయంతోనే బీజేపీ దేశంలోని పేదల ఓటు హక్కును హరించాలని కుట్ర చేస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. పేదలు, దళితులు, గిరిజనులు, ఓబీసీలు, మైనారిటీలు బీజేపీకి వ్యతిరేకంగా మారడంతో ఆ పార్టీ భయపడుతోందని, అందుకే వారి ఓట్లను దొంగిలించాలని చూస్తోందని ఆయన ధ్వజమెత్తారు.ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో ఇండియా కూటమి చేపట్టిన నిరసనలో రేవంత్ రెడ్డి వరుసగా రెండో రోజు పాల్గొన్నారు. గురువారం రాజ్‌ఘాట్ వద్ద లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఇతర ఇండియా కూటమి నేతలతో కలిసి ఆయన ధర్నాలో కూర్చున్నారు.ఈ సందర్భంగా సీఎం కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో రేవంత్ రెడ్డి బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "మతం, కులం, ప్రాంతం, భాష పేరుతో భారతీయులను విభజించడానికి బీజేపీ ప్రయత్నించింది. ప్రతిపక్షాలను బలహీనపరిచేందుకు, సంస్థలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ఏజెన్సీలను దుర్వినియోగం చేసింది. ఇప్పుడు ఓటమి ఖాయమని తేలడంతో ఓటు హక్కు ఉన్నవారు, ఓటు చోరీకి గురైన వారు అంటూ దేశాన్ని రెండు వర్గాలుగా విభజిస్తోంది" అని ఆయన పేర్కొన్నారు.సుమారు 13 కోట్ల మంది పౌరుల ఓట్లను తొలగిస్తే, అది ప్రపంచంలోనే అతిపెద్ద ఓటు హక్కు హరణ ప్రక్రియ అవుతుందని రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. "1952 నుంచి జరిగిన ప్రతి ఎన్నికలో ఓటర్ల సంఖ్య పెరిగింది. కానీ ఇప్పుడు, రాబోయే ఎన్నికల్లో దేశంలో మొత్తం ఓటర్ల సంఖ్య తగ్గే విచిత్రమైన పరిస్థితిని సృష్టిస్తున్నారు. అయితే, దీనికి భారత ప్రజలు అంగీకరించరు," అని ఆయన స్పష్టం చేశారు.ఈ పోరాటం కేవలం కాంగ్రెస్ లేదా ఇండియా కూటమిది మాత్రమే కాదని, దేశ భవిష్యత్తుకు సంబంధించినదని ఆయన అన్నారు. బ్రిటిష్ వారి 'విభజించు-పాలించు' ఎత్తుగడలతో ప్రధాని మోదీ అధికారంలోకి రావాలని చూస్తున్నారని ఆరోపించారు. "ఈ రోజు ప్రజల ఓట్లను చట్టవిరుద్ధంగా లాక్కుంటే, రేపు వారి రిజర్వేషన్లు, ప్రాథమిక హక్కులను కూడా లాక్కుంటారు. బీజేపీ వెంటనే సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించి, ప్రతి పౌరుడి ఓటు హక్కును పునరుద్ధరించాలి. లేదంటే ఆ పార్టీ భారత రాజకీయ చరిత్రలో చెత్తబుట్టలో కలిసిపోతుంది," అని రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

ఐటీ దిగ్గజ కంపెనీలపై అమెరికా కొరడా..

గ్రీన్ కార్డు ప్రక్రియ నిలిపివేత!

మొదటిపేజీ తరువాయి

లక్షకు పైగా పెర్మ్ సర్టిఫికేషన్లు మంజూరయ్యాయని తెలిపారు. ఈ సంస్థలు మోసాలకు పాల్పడుతూ, తక్కువ వేతనాలకు విదేశీయులను నియమించుకుని అమెరికన్ల ఉద్యోగాలను దెబ్బతీస్తున్నాయని ఆరోపించారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే సబ్‌పోనలు జారీ చేశామని, పలు ఫెడరల్ ఏజెన్సీలు దర్యాప్తు చేస్తున్నాయని వెల్లడించారు. మరోవైపు, విద్యార్థి వీసాల దుర్వినియోగం ఆరోపణలపై హార్వర్డ్, యేల్, స్టాన్‌ఫోర్డ్ సహా తొమ్మిది విశ్వవిద్యాలయాలపై కూడా ప్రత్యేక దర్యాప్తు ప్రారంభించినట్లు ప్రకటించారు.ఏమిటీ పెర్మ్ ప్రోగ్రాం?అమెరికాలో ఒక విదేశీ ఉద్యోగికి గ్రీన్ కార్డు స్పాన్సర్ చేయాలంటే, సదరు ఉద్యోగానికి తగిన నైపుణ్యం, అర్హతలున్న అమెరికన్ పౌరులు ఎవరూ అందుబాటులో లేరని యజమాని నిరూపించాలి. దీనికోసం చేపట్టే ప్రక్రియే పెర్మ్. ఇది ఆమోదం పొందాకే గ్రీన్ కార్డు కోసం తదుపరి దశ అయిన ×-140 పిటిషన్‌ను దాఖలు చేయడానికి వీలవుతుంది. తాజా సస్పెన్షన్‌తో ఈ కంపెనీలకు ఆ మార్గం మూసుకుపోయింది. ఈ నిషేధం ఎప్పటివరకు కొనసాగుతుందనే దానిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు. సదరు ఉద్యోగానికి తగిన నైపుణ్యం, అర్హతలున్న అమెరికన్ పౌరులు ఎవరూ అందుబాటులో లేరని యజమాని నిరూపించాలి. దీనికోసం చేపట్టే ప్రక్రియే పెర్మ్. ఇది ఆమోదం పొందాకే గ్రీన్ కార్డు కోసం తదుపరి దశ అయిన ×-140 పిటిషన్‌ను దాఖలు చేయడానికి వీలవుతుంది. తాజా సస్పెన్షన్‌తో ఈ కంపెనీలకు ఆ మార్గం మూసుకుపోయింది. ఈ నిషేధం ఎప్పటివరకు కొనసాగుతుందనే దానిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు.

ఏపీకి పెట్టుబడుల వెల్లువ..

రూ.22.6 లక్షల కోట్లు సమీకరించాం: సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలోని యువతకు 7.1 లక్షల ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని ఆయన తెలిపారు. సాంకేతికత ఆధారిత పాలనతో వ్యాపార అనుమతులు, ప్రక్రియలను వేగవంతం చేస్తున్నామని స్పష్టం చేశారు.రాష్ట్రంలో ప్రతి రంగంలోనూ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని చంద్రబాబు వివరించారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ, రాయలసీమలో గ్లోబల్ హార్టికల్చర్ హబ్, అమరావతిలో క్వాంటం వ్యాలీ, గ్రీన్ హైడ్రోజన్ ఎకోసిస్టమ్స్ వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులతో ఏపీని ఉన్నత స్థాయికి తీసుకెళు_న్నామని అన్నారు."వేగం, విస్తరణ, స్థిరత్వం చోదకాలుగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌తో భాగస్వాములు కండి. రాష్ట్ర ప్రగతిలో పాలుపంచుకోండి" అని ప్రపంచ వ్యాపార నాయకులను, పెట్టుబడిదారులను చంద్రబాబు కోరారు. విశాఖ సదస్సు ఏపీ అభివృద్ధి ప్రస్థానంలో ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.చంద్రబాబు పూర్తి ప్రసంగం ఇదిగో..వేదికను అలంకరించిన కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు శ్రీ పియూష్ గోయల్ గారికి, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (జ××) ప్రతినిధులకు, దేశ విదేశాల నుంచి విచ్చేసిన పారిశ్రామికవేత్తలకు, పెట్టుబడిదారులకు, మిత్రులకు, మీడియా ప్రతినిధులకు అందరికీనా హృదయపూర్వక నమస్కారాలు.ఈ రోజు మనం 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు - 2026 కర్టెన్ రైజర్ కార్యక్రమం కోసం ఇక్కడ, దేశ రాజధాని ఢిల్లీలో సమావేశమయ్యాం. ఇది కేవలం ఒక సదస్సుకు నాంది పలకడం మాత్రమే కాదు, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును, దాని ప్రగతి ప్రస్థానాన్ని ప్రపంచానికి పరిచయం చేసే ఒక గొప్ప అవకాశం. ఈ వేదికపై నుంచి, రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ ఎలా ఒక గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా మారబోతోందో వివరించడానికి నేను మీ ముందుకు వచ్చాను.గతంలో మనం 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' గురించి ఎక్కువగా మాట్లాడుకునేవాళ్లం. సులభతర వాణిజ్య విధానాలు, అనుమతులు అనేవి ఒకప్పుడు మన లక్ష్యాలు. కానీ, ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు ఆ దశను దాటి ముందుకు వెళ్తోంది. మేము ఇప్పుడు 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అనే కొత్త మంత్రాన్ని అనుసరిస్తున్నాం. అంటే, కేవలం వ్యాపారం చేయడం సులభం చేయడమే కాదు, అత్యంత వేగంగా, సాంకేతికతను జోడించి, పారదర్శకంగా పనులు పూర్తి చేయడం. టెక్నాలజీ ఆధారిత పాలనతో ప్రతి అడ్డంకినీ తొలగించి, పెట్టుబడిదారులకు రెడ్ కార్పెట్ పరుస్తున్నాం. సమయం విలువైనది. అందుకే, మీ సమయాన్ని మేం గౌరవిస్తాం. మీ ప్రాజెక్టులు ఎంత వేగంగా కార్యరూపం దాల్చితే, రాష్ట్రం అంత వేగంగా అభివృద్ధి చెందుతుంది.మా మాటలకు, చేతలకు ఉన్న తేడాను గణాంకాలే రుజువు చేస్తాయి. 2024 జూన్ లో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, కేవలం కొద్ది నెలల కాలంలోనే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రూ.22.6 లక్షల కోట్ల విలువైన 714 ప్రాజెక్టులతో ఒక బలమైన ఇన్వెస్ట్‌మెంట్ పైప్‌లైన్‌ను నిర్మించింది. ఇది మా ప్రభుత్వంపై, మా విధానాలపై పెట్టుబడిదారులకు ఉన్న అపారమైన నమ్మకానికి నిదర్శనం. ఈ పెట్టుబడుల ద్వారా మన రాష్ట్ర యువతకు దాదాపు 7.1 లక్షల ఉద్యోగాలు సృష్టించే సత్తా మాకుంది. ఇది కేవలం ఒక ఆరంభం మాత్రమే. రాబోయే ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ రూపురేఖలను పూర్తిగా మార్చి, దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలపాలన్నదే మా సంకలమేము కేవలం సంప్రదాయ రంగాలపైనే దృష్టి పెట్టడం లేదు. భవిష్యత్తును అందిపుచ్చుకునేలా, వినూత్నమైన, ప్రపంచస్థాయి ప్రాజెక్టులకు శ్రీకారం చుడుతున్నాం. ప్రతి రంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్తున్నాం. కొన్ని ఉదాహరణలు మీ ముందు ఉంచుతాను.కర్నూలు జిల్లా ఓర్వకల్లులో మేము ఒక 'డ్రోన్ సిటీ'ని నిర్మించబోతున్నాం. ఇది కేవలం డ్రోన్లను తయారుచేసే ఫ్యాక్టరీ కాదు. అదొక సంపూర్ణ పర్యావరణ వ్యవస్థ. డ్రోన్ టెక్నాలజీపై పరిశోధన మరియు అభివృద్ధి (=ఊణ), పైలట్లకు శిక్షణ, తయారీ, మరియు వివిధ రంగాలలో డ్రోన్ల వినియోగం... ఇలా అన్నింటికీ అది కేంద్రంగా ఉంటుంది. వ్యవసాయం, మైనింగ్, లాజిస్టిక్స్, నిఘా వంటి రంగాలలో డ్రోన్ల సేవలను విస్తృతం చేస్తాం.అలాగే, ఒకప్పుడు కరవు పీడిత ప్రాంతంగా పేరున్న రాయలసీమను 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్'గా మార్చాలన్నది మా కల. అక్కడి నేల, వాతావరణం, కష్టపడి పనిచేసే రైతులు... వీటన్నింటినీ ప్రపంచ మార్కెట్‌తో అనుసంధానం చేస్తాం. అత్యాధునిక ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, కోల్డ్ చైన్ నెట్‌వర్క్‌లు, నాణ్యమైన విత్తనాలు, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించి, అక్కడి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసి, రాయలసీమ ఉత్పత్తులను ప్రపంచానికి రుచి చూపిస్తాం.ఇక, మా కలల రాజధాని అమరావతి. అది కేవలం పరిపాలనా రాజధాని కాదు. అది ఒక నాలెడ్జ్ హబ్. భవిష్యత్ టెక్నాలజీలకు కేంద్రం. అమరావతిలో ఒక 'క్వాంటం వ్యాలీ'ని ఏర్పాటు చేయబోతున్నాం. ఇక్కడ క్వాంటం కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ వంటి అత్యంత అధునాతన రంగాలలో ప్రపంచస్థాయి పరిశోధనలకు, ఆవిష్కరణలకు వేదికగా నిలపబోతున్నాం. ప్రపంచంలోని మేధావులను, శాస్త్రవేత్తలను ఆకర్షించి, అమరావతిని ఒక విజ్ఞాన నగరంగా తీర్చిదిద్దుతాం.ఇక పర్యావరణహిత ఇంధనాల విషయానికి వస్తే, ఆంధ్రప్రదేశ్ 'గ్రీన్ హైడ్రోజన్' పర్యావరణ వ్యవస్థల నిర్మాణంలో కీలక పాత్ర పోషించనుంది. మాకున్న సువిశాల తీరప్రాంతం, సౌర, పవన విద్యుత్ వనరులు దీనికి గొప్ప బలం. ఈ బలాన్ని ఉపయోగించి గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, నిల్వ, ఎగుమతిలో దేశంలోనే అగ్రగామిగా నిలవాలన్నది మా లక్ష్యం. ఇది పర్యావరణాన్ని కాపాడటమే కాకుండా, రాష్ట్రానికి ఆర్థికంగా ఎంతో మేలు చేస్తుంది.మా ప్రభుత్వ పాలనకు మూడు మూల స్తంభాలు ఉన్నాయి. అవే: వేగం (ూజూవవన), విస్తృతి మరియు స్థిరత్వం (ూఖ్యఎఱశ్రీఱ్‌ఎ). ప్రతి ప్రాజెక్టును వేగంగా పూర్తి చేయడం, ఆలోచనలను భారీ స్థాయిలో అమలు చేయడం, మరియు విధానాలలో స్థిరత్వాన్ని అందించి పెట్టుబడిదారులకు భరోసా కల్పించడం.

ఏయ్ బిడ్డా....కిసాన్ నగర్ బండి సంజయ్ అడ్డాలి

గంగుల అవినీతి అనకొండ-గంగుల అవినీతిపై అసెంబ్లీలోనే చర్చకు వచ్చింది

కరీంనగర్ తెలంగాణ మంజీరా

"ఏయ్ బిడ్డా....కిసాన్ నగర్ బండి సంజయ్ అడ్డా. అందుకే కిసాన్ నగర్ సహా కరీంనగర్ కార్పొరేషన్ ను బీజేపీకి అప్పగించారు. ఆ విషయం గుర్తుంచుకో"అని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి గంగుల కమలాకర్ రావుకు బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం, డిప్యూటీ మేయర్ సునీల్ రావు అన్నారు. కిసాన్ నగర్‌లో రూ.65 కోట్లతో అభివృద్ధి చేశామని ప్రగల్భాలు పలుకుతున్న ఎమ్మెల్యే, అక్కడ వేసిన రోడ్లు, ఏర్పాటు చేసిన వీధి దీపాలు, ఇతర మౌలిక వసతులన్నీ కేంద్ర మంత్రి బండి సంజయ్ స్మార్ట్ సిటీ కింద తెచ్చిన నిధులతోనే పూర్తయ్యాయని తెలుసుకోవాలని పునరుద్ఘాటించారు. 66 కార్పొరేషన్ స్థానాల్లో కేవలం 8 స్థానాలకే బిఆర్ఎస్ పరిమితం కావడమే ఎమ్మెల్యే వైఫల్యానికి నిదర్శనమని, నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినా నగరానికి ఏమీ చేయని వ్యక్తి మాటలను కరీంనగర్ ప్రజలు ఇంకెంతమాత్రం నమ్మే పరిస్థితిలో లేరని విమర్శించారు. గంగుల కమలాకర్ శుద్ధ పూస కాదని, అవినీతి అనకొండ అని మండిపడ్డారు. అసెంబ్లీలోనే కమలాకర్ భూకబ్జాలు, అవినీతిపై చర్చించిన విషయాన్ని గుర్తు చేశారు. గంగుల హయాంలో నిర్మించిన ఐటీ టవర్ లో తొండలు గుడ్లు పెడుతున్నాయని, అక్కడ ఎక్కడ ఎన్ని లక్షల ఉద్యోగులు వచ్చినాయని ప్రశ్నించారు. మానేరు రివర్ ఫ్రంట్ తో ఎలక్షన్ లొ హామీలిస్తే ఎవరికి లాభం జరిగింది కేబుల్ బ్రిడ్జితో ఎవరు లాభం పొందారో ప్రజలు బేరీజు వేస్తున్నారని మండిపడ్డారు. ఈరోజు సాయంత్రం బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కిసాన్ నగర్ నుండి చింతల వరకు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, పార్టీ పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావుసహా బీజేపీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులంతా బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొలుత సాయిని మల్లేశం మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ దేశం, ధర్మం మరియు సమాజ శ్రేయస్సు కోసం అంకితభావంతో పనిచేస్తుందని తెలిపారు. బండి సంజయ్ కు కిసాన్ నగర్ ప్రాంతంతో విడదీయరాని అనుబంధం ఉందని, బిజెపికి సంబంధించి ఏ కార్యక్రమం లేదా ఎన్నికల ప్రచారం ప్రారంభమైనా ఈ కిసాన్ నగర్ గడ్డ నుంచే ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. కిసాన్ నగర్ ప్రజలకు బండి సంజయ్ పై ఉన్న అభిమానాన్ని, ఆదరణను కాంగ్రెస్ గానీ, బిఆర్ఎస్ గానీ ఎవరూ మార్చలేరని స్పష్టం చేశారు. "కిసాన్ నగర్ గడ్డ అంటేనే బండి సంజయ్ అడ్డా" అని వ్యాఖ్యానించారు. ఒకవైపు బిఆర్ఎస్, మరోవైపు కాంగ్రెస్ పార్టీలు కుట్రలు, కుతంత్రాలతో బిజెపిపై లేనిపోని అవాకులు చవాకులు పేలుస్తూ, తప్పుడు నినాదాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా, కిసాన్ నగర్ ప్రజల గుండెల్లో బండి సంజయ్ స్థానం పదిలంగా ఉంటుందని, ప్రజల మద్దతు ఎల్లప్పుడూ బిజెపికే ఉంటుందని స్పష్టం చేశారు.అనంతరం యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... గత ఐదేళ్లుగా ఎంపీగా, ప్రస్తుతం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ కుమార్ కరీంనగర్ నగరాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి అమృత్ 1, అమృత్ 2, స్మార్ట్ సిటీ, అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ద్వారా వందలాది కోట్ల రూపాయల నిధులను కరీంనగర్‌కు తీసుకువచ్చారని తెలిపారు. బండి సంజయ్ చేసిన అభివృద్ధిని చూసే నగర ప్రజలు మున్సిపల్ ఎన్నికల్లో బిజెపికి 34 స్థానాలు కట్టబెట్టి మేయర్ పీఠాన్ని అందించారని అలాగే ఇటీవలి పార్లమెంట్ ఎన్నికల్లో సైతం కరీంనగర్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోనే 55,000 పైచిలుకు భారీ మెజార్టీని ఇచ్చి తమ అభిమానాన్ని చాటుకున్నారనీ పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన గత మూడేళ్లుగా కరీంనగర్ ప్రజలను గంగుల కమలాకర్ పూర్తిగా విస్మరించారని, ఇన్ని రోజులు తెరచాటున ఉండి, ఏ పార్టీలో చేరాలో తెలియక, అన్ని తలుపులు మూసుకుపోవడంతో ఇప్పుడు మళ్లీ ప్రజల ముందుకు వచ్చి కందువాల నాటకానికి తెరతీశారని మండిపడ్డారు. గతంలో లక్షలాది కండువాలు కప్పి మోసం చేసినట్లే, ఇప్పుడు మళ్లీ వాడవాడలా తిరుగుతూ మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.కిసాన్ నగర్‌లో రూ.65 కోట్లతో అభివృద్ధి చేశామని ప్రగల్భాలు పలుకుతున్న ఎమ్మెల్యే, అక్కడ వేసిన రోడ్లు, ఏర్పాటు చేసిన వీధి దీపాలు, ఇతర మౌలిక వసతులన్నీ కేంద్ర మంత్రి బండి సంజయ్ స్మార్ట్

సిటీ కింద తెచ్చిన నిధులతోనే పూర్తయ్యాయని తెలుసుకోవాలని పునరుద్ఘాటించారు. 66 కార్పొరేషన్ స్థానాల్లో కేవలం 8 స్థానాలకే బిఆర్ఎస్ పరిమితం కావడమే ఎమ్మెల్యే వైఫల్యానికి నిదర్శనమని, నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినా నగరానికి ఏమీ చేయని వ్యక్తి మాటలను కరీంనగర్ ప్రజలు ఇంకెంతమాత్రం నమ్మే పరిస్థితిలో లేరని విమర్శించారు. ఈరోజు అసెంబ్లీలో కమలాకర్ కు పేరు వచ్చింది అంటే అవినీతిపై విచారణ జరపాలి అని పేరు వచ్చిందే కానీ అభివృద్ధి విషయంలో రాలేదని అన్నారు. మీ హయాంలో జరిగిన ఐటీ టవర్ ఏమైంది ఎక్కడ ఎన్ని లక్షల ఉద్యోగులు వచ్చినాయి మరియు మానే రివర్ ఫ్రంట్ తో ఎలక్షన్ లొ హామీలిస్తే ఎవరికి లాభం జరిగింది కేబుల్ బ్రిడ్జితో ఎవరు లాభం పొందారో ప్రజలు బేరీజు వేస్తున్నారని మండిపడ్డారు. ఒక దశలో స్మార్ట్ సిటీ రాదని చెప్పిన మాట్లాడిన నీవు, ఈరోజు స్మార్ట్ సిటీ తెచ్చిన స్మార్ట్ సిటీ వల్ల అభివృద్ధి జరిగిందని చెప్తే ప్రజలు ఎవరు విశ్వసించరు కమలాకర్ ఇది గుర్తుంచుకో అని ధ్వజమెత్తారు. అభివృద్ధి అంటే స్మార్ట్ సిటీ అని, అది బండి సంజయ్ వల్లనే సాధ్యమైందని ప్రజలందరికీ స్పష్టంగా అర్థమైందిని తెలియజేశారు.

బతుకమ్మ దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాము

నగర మేయర్ కోలగాని శ్రీనివాస్

కరీంనగర్ తెలంగాణ మంజీరా

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలైన బతుకమ్మ, దసరా ఉత్సవాలను గతం కంటే ఎంతో గొప్పగా నిర్వహించేలా... ఘనంగా ఏర్పాట్లు చేస్తామని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో మేయర్ కొలగాని శ్రీనివాస్ అధ్యక్షతన, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ సమక్షంలో ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, పారిశుధ్య విభాగాల అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం జరిగింది. ఈ నెల 10వ తేదీ నుండి 20వ తేదీ వరకు వైభవంగా జరగనున్న బతుకమ్మ, దసరా, దేవి నవరాత్రుల, ఉత్సవాలకు నగరపాలక సంస్థ ఆద్వర్యంలో రూ. 2.80 కోట్ల అంచనా నిధులతో విస్తృత ఏర్పాట్లు చేసేందుకు సమాయత్తమైంది. ఈ నేపథ్యంలో నగరపాలక సంస్థ 66 డివిజన్ల బతుకమ్మ పాయింట్లతో పాటు నిమజ్జనం పాయింట్లు, అంభేద్కర్ స్టేడియం దసరా ఉత్సవాలకు చేయాల్సిన సివిల్ పనులు, ఎలక్ట్రికల్ పనులు, పారిశుధ్య నిర్వహణ ఇతర ఏర్పాట్ల పై డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి మేయర్ కొలగాని శ్రీనివాస్ సుదీర్ఘంగా చర్చించారు. టెండర్ల ప్రక్రియ, ఏర్పాట్లు, వసతి సౌకర్యాల పై అధికారులు సిబ్బందికి పలు సూచనలతో దిశానిర్దేశం చేస్తూ.. ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ... తెలంగాణ ఆడబిడ్డల సంస్కృతి సాంప్రదాయ పండగ బతుకమ్మ, దసరా వేడుకలను నగరపాలక సంస్థ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. గతం కంటే చాలా గొప్పగా ప్రజలకు ఎలాంటి లోటు పాట్లు లేకుండా సుమారు 2.80 కోట్ల రూ. నిధులు కేటాయించి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే టెండర్ ప్రక్రియలను పూర్తి చేశామని... పనుల కేటాయింపుల పై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించి అధికారులు సిబ్బందికి తగిన సలహా సూచనలతో ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. బతుకమ్మ పండగ తెలంగాణ ఆడ పడుచుల ఆత్మగౌరవానికి, సంస్కృతి సాంప్రదాయానికి ప్రతిక కాబట్టి... మహిళలు ఆనందోత్సవాల మధ్య బతుకమ్మ వేడుకలు జరుపుకునేలా నగరపాలక సంస్థ ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు. డివిజన్ల లో బతుకమ్మ ఆడే ప్రదేశాలు, నిమజ్జనం పాయింట్ల వద్ద తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. నగర వ్యాప్తంగా మెరుగైన పాయిశుధ్య నిర్వహణ, వీది దీపాల ఏర్పాటు, చక్కటి లైటింగ్, సౌండ్ సిస్టమ్, త్రాగు నీటి వసతి, పాయింట్ల వద్ద చదును మరమ్మతులు, నిమజ్జనం పాయింట్ల వద్ద బారికేడింగ్, అవసరమైన చోట అదనపు లైటింగ్, పారిశుధ్యం, స్టేజ్ ల ఏర్పాటు, సౌండ్ లైటింగ్, జనరేటర్లు, మహిళల బధ్రత తదితర వసతులు సౌకర్యాలతో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. సంబంధిత ఏర్పాట్లు, పై అన్ని విభాగ అధికారులు, పోలీస్, విద్యుత్ శాఖల సమన్వయంతో తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. టెండర్ పనులు వచ్చిన కాంట్రాక్టర్లతో మూడు రోజుల ముందస్తుగానే పనులు పూర్తి చేసేలా... సౌకర్యాలు కల్పించేలా ఇంజనీరింగ్ అధికారులు వారికి సూచించాలన్నారు. పనులు జరిగే సమయంలో పర్యవేక్షణ చాలా ముఖ్యం అని అన్నారు. అంబేద్కర్ స్టేడియంలో జరిగే దసరా ఏర్పాట్లు, కల్చరల్ కార్యక్రమాలు లైటింగ్, స్టేజ్ నిర్మాణం, రావణ దహన కార్యక్రమానికి కూడ తగిన ఏర్పాట్లు చేసేలా అధికారులకు సూచించామని తెలిపారు. కార్పోరేటర్ల సలహా, సూచనలు స్వీకరించి... వారి సమన్వయంతో బతుకమ్మ ప్రదేశాల్లో లోటు పాట్లు లేకుండ ఏర్పాట్లు చేయాలన్నారు. డివిజన్లలో లాటు పాట్లు జరగకుండా అదనంగా ఏర్పాట్లు ఉండేలా చూడాలన్నారు. ఎక్కడ ఎలాంటి లోటు పాట్లు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బతుకమ్మ, దసరా ఉత్సవాల ఏర్పాట్లు చేసి విజయవంతం చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మరో వైపు డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... బతుకమ్మ, దసరా పండగ వాతావరణం ఉట్టి పడేలా తగిన ఏర్పాట్లు చేసి... మహిళలు ఆనందోత్సవాల మధ్య బతుకమ్మ పండగ జరుపుకునేలా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని సూచించారు. ముందస్తు జాగ్రత్త చర్యలు పాటిస్తూ... ముందస్థుగా ఏర్పాట్లను పూర్తి చేసేలా కాంట్రాక్టర్లతో సమన్వయం చేస్కోవాలన్నారు. ఎక్కడ ఎలాంటి లోటు పాట్లు లేకుండ

అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. దసరా ఉత్సవాల్లో రావణదహనంకు, కల్చర్ కార్యక్రమాలు సరిపడేలా ఏర్పాట్లు చేసి... నిమజ్జనం వద్ద ఇబ్బందులు రాకుండా అధికారులు బాధ్యత వహించాలన్నారు. మరో వైపు కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ... ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు, పొరపాట్లు జరగకుండా, లోటు పాట్లను సవరిస్తూ... బతుకమ్మ, దసరా కు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రణాళిక బద్ధంగా... ముందస్తు జాగ్రత్త చర్యలు పాటించి తగిన ఏర్పాట్లు సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. సివిల్, లైటింగ్ అరేంజ్ మెంట్లను ప్రాధాన్యతగా తీస్కోని పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలన్నారు. బతుకమ్మ నిమజ్జనం పాయింట్ల వద్ద ప్రమాదాలు జరగకుండ చర్యలు తీస్కోని... సమన్వయంతో విధులు చేపట్టాలన్నారు. గణేష్ ఉత్సవాల మాదిరిగానే బతుకమ్మ దసరా ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమీషనర్ ఆయాజ్, డిప్యూటీకమీషనర్లు ఖాధర్ మొహియుద్దీన్, వేణు మాధవ్, అసిస్టెంట్ కమీషనర్ రాజమనోహర్, ఇంచార్జ్ ఈఈ లచ్చిరెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

రాహుల్ అరెస్టు.. ప్రజాస్వామ్య గొంతు నొక్కే కుట్ర..

-అడ్డగోలు ఓట్ల తొలగింపు సరి కాదుకేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేంద్ర కుమార్ రాజీనామా చేయాలి-నీలం మధు ముదిరాజ్

పటాన్ చెరు, తెలంగాణ మంజీరా న్యూస్ :

కాంగ్రెస్ లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అరెస్టు ప్రజాస్వామ్య వ్యవస్థపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న దాడికి నిదర్శనమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ తీవ్రంగా విమర్శించారు. రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ గురువారం టీపీసీసీ, ఇండియా బ్లాక్ పార్టీల ఆధ్వర్యంలో హైదరాబాద్ నెక్లెస్ రోడ్డు నుండి లోక్ భవన్ వరకు నిర్వహించిన భారీ ర్యాలీ, నిరసన కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు. ర్యాలీగా వెళ్తున్న నేతలను పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేసి వివిధ ఠాణాలకు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజల సమస్యలను పార్లమెంట్‌లో ప్రస్తావిస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతిపక్ష నాయకుడిగా రాహుల్ గాంధీ బాధ్యతని, అలాంటి గొంతును అణచివేసేందుకు అరెస్టులను ఆయుధంగా ఉపయోగించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. రాహుల్ గాంధీని అరెస్టు చేసినంత మాత్రాన కాంగ్రెస్ పార్టీ వెనక్కి తగ్గదని, ప్రజా సమస్యలపై పోరాటం మరింత ఉధృతం చేస్తామని అన్నారు. అరెస్టులు, కేసులు, బెదిరింపులతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను భయపెట్టాలని చూస్తే అది సాధ్యం కాదని నీలం మధు స్పష్టం చేశారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తన పదవికి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మరింత పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, వివిధ పార్టీల నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున్న పాల్గొన్నారు..

ఘనంగా ప్రపంచ వృద్ధుల దినోత్సవ వేడుకలు

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవ వేడుకలలో భాగంగా జిల్లా వృద్ధ మహిళా సంఘాల సభ్యుల తో జిల్లా మహిళా సమాఖ్య కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అదనపు డిఆర్ డివో సూర్య రావు హాజరయ్యారు. సెర్ప్ ప్రత్యేక అధికారి సురేఖ మేడం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,మహిళా శిశు సంక్షేమం శాఖ,ప్రథమ్ ఎన్ జివో ప్రతి నిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వృద్ధులకు ఉన్న చట్టాల పైన,సంపూర్ణ ఆరోగ్యం, కుటుంబములో గౌరవం వృద్యాప్యం లో వచ్చే సమస్య లపైన అవగాహన కల్పించడం జరిగింది. వృద్ధ మహిళలకు సత్కరించారు. ఈ సంద ర్భంగా అదనపు డి ఆర్ జి వో మాట్లాడుతూ వృద్ధులు మన కుటుంబానికి, సమాజానికి ఆస్తి లాంటి వారని, అనుభవం, జ్ఞానం యువతకు మార్గదర్శకమని అన్నారు. వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పెన్షన్ పథకాలు, ఆరోగ్య బీమా, అన్నపూర్ణ, వయో్శ్రేష్ట యోజన వంటి పథకాలపై అవగాహన కల్పించారు. వివోలులు, ఎస్ హెచ్ సివృద్ధ మహిళలకు సంపూర్ణ సహకారం అందిస్తూ సమాజములో మీకు మేము ఉన్నామని భరోసా కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాఖ్య ప్రతినిధులు డీపీఎం లు, ఎపిఎంలు, సిసిలు, వివోలు, జిల్లా సమాఖ్య సిబ్బంది మహిళా సంఘాల సభ్యులుపాల్గొన్నారు.

14న జరిగే కల్లుగీత కార్మికుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి

జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

కల్లుగీత కార్మిక సంఘం ఏర్పడి 69 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా హైదరాబాదులోని సుందరయ్య కళా నిలయంలో వార్షికోత్సవాలు, వృత్తిలో ఆధునీకరణ అంశంపై రాష్ట్ర సదస్సు ఈ నెల 14న నిర్వహిస్తున్నామని, ఈకార్యక్రమాలను జయప్రదం చేయవలసిందిగా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్ గీతకార్మికులకు పిలుపునిచ్చారు.గురువారం లోని సుందరయ్య భవన్ లోజిల్లా కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం కల్లుగీత కార్మిక సంఘం 69 వ వార్షికోత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. 50 సంవత్సరాలు నిండిన గీత కార్మికులు రాష్ట్రంలో 37వేల 381 మంది కొత్తగా దరఖాస్తు సంగారెడ్డి జిల్లాలో 585 మంది దరఖాస్తు చేసుకున్నారు వీరందరికీ ఎటువంటి షరతులు లేకుండా పెన్షన్ ఇవ్వాలని, వృత్తి చేసే వారందరికీ కంఠమయ్య రక్షణ కవచం ఇవ్వాలని కోరారు. ఎన్నికల ప్రణాళికలో ప్రకటించినట్లు గీత కార్మికులందరికీ ద్విచక్ర వాహనాలు ఇస్తామని, వృత్తిలో ఆధునీకరణ పద్ధతులు తీసుకువస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పిన దానిని ఆచరణలో అమలు చేయాలన్నారు. రాష్ట్రంలోని గీత కార్మికుల సమస్యలు, వృత్తిలో ఆధునీకరణ గురించి చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించేందుకు రాష్ట్ర సదస్సు 14న సుందరయ్య కళానిలయంలో జరుగుతుందని దీనికి సొసైటీ అధ్యక్షులు, టి ఎఫ్ టి బాధ్యులు, గౌడ, గీత కార్మికులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు అంజా గౌడ్, జిల్లా కార్యదర్శి ప్రసాద్ గౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శి వెంకటేశం గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు రామ గౌడ్, యాద గౌడ్, రవి గౌడ్, మండల ఉపాధ్యక్షులు కృష్ణా గౌడ్, జిల్లానాయకులు సాయి గౌడ్, శేఖర్ గౌడ్, కృష్ణ గౌడ్, నవీన్ గౌడ్, సుధాకర్ గౌడ్, మల్లేశం గౌడ్, సుధాకర్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

లో వోల్టేజీతో ఎండుతున్న పంటలు..!

విద్యుత్ అంతరాయాలతో రైతుల ఆందోళన మోటార్లు కాలిపోతున్నాయి

నారాయణఖేడ్, తెలంగాణ మంజీరా న్యూస్ :

వ్యవసాయ విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు, లో వోల్టేజీ సమస్యతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నిజాంపేట మండల పరిధిలోని రాపర్తి గ్రామ మాజీ సర్పంచ్ శ్రావణ్ కుమార్, మాజీ ఉప సర్పంచ్, రైతు సంఘం సభ్యులు అన్నారు. పంటలు చేతికొచ్చే సమయంలో విద్యుత్ సక్రమంగా సరఫరా కాకపోవడంతో పొలాలకు నీరందక పంటలు ఎండుముఖం పడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గంటకు రెండు, మూడు సార్లు అంతరాయం. వ్యవసాయానికి ఉదయం 5, 6, 7 గంటల సమయంలో విడతలవారీగా విద్యుత్ సరఫరా అవుతూ, సాయంత్రం వరకు సుమారు 8 నుంచి 10 గంటలు మాత్రమే విద్యుత్ అందుతోందని రైతులు వివరించారు. గంటకు రెండు, మూడు సార్లు కరెంటు పోయి రావడంతో బోర్లు, బావుల మోటార్లు సక్రమంగా పనిచేయడం లేదని వాపోతున్నారు. లో వోల్టేజీతో మోటార్లు కాలిపోతున్నాయిలో వోల్టేజీ కారణంగా వ్యవసాయ మోటార్లు కాలిపోతున్నాయని రైతులు తెలిపారు. మోటారు కాలిపోయిన అనంతరం మరమ్మతులు చేయించి తిరిగి అమర్చడానికి రెండు, మూడు రోజులు పడుతోందని, ఈలోగా పంటలకు నీరందక నష్టం జరుగుతోందని పేర్కొన్నారు. పెట్టుబడులు పెట్టి పంట చేతికొచ్చే వేళ అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి పంటలను సాగు చేశామని, ప్రస్తుతం పంటలకు కీలకమైన నీటి అవసరం ఉన్న సమయంలో విద్యుత్ అంతరాయాలు, లో వోల్టేజీ సమస్యలు వెంటాడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో పంటలు ఎండిపోతే తమ పెట్టుబడులు నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కరించకపోతే ఆందోళన విద్యుత్ అధికారులు, ప్రభుత్వం వెంటనే స్పందించి లో వోల్టేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించి, వ్యవసాయానికి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు. సమస్య పరిష్కారం కావాలని విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద ధర్నా, ఆందోళన చేశారు. పంటలు ఎండిపోకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేశారు.

తీవ్ర మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

మెదక్, అక్టోబర్ 08(తెలంగాణ మంజీరా):

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలో విషాద ఘటన చోటుచేసుకుంది. భార్య కాపురానికి తిరిగి రాకపోవడంతో మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడి, చికిత్స పొందుతూ మృతి చెందాడు. మనోహరాబాద్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన చింతల వెంకటేష్ కు ఆరు సంవత్సరాల క్రితం సిద్దిపేట జిల్లా చిల్లసారం (క్షీరసాగర్) గ్రామానికి చెందిన మౌనికతో వివాహం జరిగింది. వీరికి నాలుగేళ్ల కుమార్తె ఉంది. కుటుంబ కలహాల కారణంగా సుమారు రెండేళ్ల క్రితం మౌనిక తన పుట్టింటికి వెళ్లినట్లు సమాచారం. అప్పటి నుంచి ఆమె తిరిగి భర్త వద్దకు రాకపోవడంతో వెంకటేష్ తీవ్ర మనస్తాపానికి గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలో సెప్టెంబర్ 30న ఇంటి సమీపంలోని పొలంలో చెట్టుకు ఉరేసుకున్నాడు. ఇంటి నుంచి బయటకు వెళ్లిన వెంకటేష్ ఎంతకీ తిరిగి రాకపోవడంతో అనుమానం వచ్చిన తల్లి బయటకు వెళ్లి చూడగా..చెట్టుకు వేలాడుతూ కనిపించాడు.కుటుంబ సభ్యులు వెంటనే అతడిని ఆర్‌పీఎం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న వెంకటేష్ మంగళవారం రాత్రి మృతి చెందాడు. దీంతో కుటుంబంలో విషాదం నెలకొంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. కుటుంబ సమస్యలు, ఒత్తిడి లేదా వ్యక్తిగత కష్టాల కారణంగా ఎవరైనా తీవ్రంగా బాధపడుతున్నట్లయితే వారిని ఒంటరిగా వదిలేయకుండా కుటుంబ సభ్యులు, స్నేహితులు వెంటనే అండగా నిలవడం చాలా ముఖ్యం. అత్యవసర పరిస్థితుల్లో స్థానిక అత్యవసర సేవలను సంప్రదించాలని పోలీసులు, మానసిక ఆరోగ్య నిపుణులు సూచిస్నున్నారు.

రామగుండంలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ

ఈనెల 14న నిర్వహించేందుకు భారీ ప్లాన్

హైదారాబాద్, అక్టోబర్ 08(తెలంగాణ మంజీరా):

సింగరేణి బొగ్గు గని కార్మికుల సమస్యలపై పోరాటం చేసేందుకు ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని.. అందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈనెల 14వ తేదీన రామగుండంలో ‘ సింగరేణి కార్మిక గర్జన ’ పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించనుంది. ఈ విషయాన్ని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. ఈ సభకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సింగరేణి ప్రాంతాలకు చెందిన పార్టీ నేతలు, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) ప్రతినిధులతో హరీశ్‌రావు సమావేశమై మాట్లాడారు. సింగరేణి బొగ్గు ఉత్పత్తి.. సంస్థ ఆర్థిక పరిస్థితి, కార్మికుల సమస్యలు, థర్మల్ విద్యుత్ ఉత్పత్తి తదితర అంశాలపై వారితో హరీశ్ రావు చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన.. కార్మికుల డిమాండ్ల సాధన కోసం ప్రత్యక్ష పోరాటానికి సిద్ధమవుతున్నట్లు ప్రకటించారు. సింగరేణి సంస్థ లాభాల్లో కార్మికులకు రావాల్సిన వాటాను పూర్తిగా చెల్లించాలని హరీశ్‌రావు ప్రధానంగా డిమాండ్ చేశారు. అలాగే అర్హులైన కార్మిక కుటుంబ సభ్యులకు డిపెండెంట్ ఉద్యోగాలు కల్పించాలని, క్రమం తప్పకుండా మెడికల్ బోర్డులు నిర్వహించాలని కోరారు. సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలను వెంటనే నిర్వహించాలని.. సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని కూడా హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి తగ్గిందంటూ హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. తన వాదనకు సంబంధించి 2023-24లో 70 మిలియన్ టన్నులుగా ఉన్న బొగ్గు ఉత్పత్తి.. 2025-26లో 58 మిలియన్ టన్నులకు తగ్గిందని పేర్కొన్నారు. పరిపాలనా నిర్ణయాలు, టెండర్లు, కాంట్రాక్టు వ్యవహారాల కారణంగానే ఉత్పత్తి తగ్గిందని ఆయన ఆరోపించారు. సింగరేణి కార్మికుల ఇళ్ల హక్కుల అంశాన్ని కూడా ఈ సందర్భంగా హరీశ్‌రావు ప్రస్తావించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 76 కింద మిగిలిన అర్హులైన కార్మికులకు సేల్ డీడ్‌ల ద్వారా హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే సింగరేణి సంస్థకు సంబంధించిన ప్రైవేటీకరణ చర్యలను వ్యతిరేకిస్తామని తెలిపారు.

కలెక్టర్‌ను కలిసిన ఉమ్మడి జిల్లా రిజిస్ట్రార్ సందీప్ కుమార్

అంకితభావంతో ప్రజలకు మెరుగైన సేవలందించాలి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

ఉమ్మడి జిల్లా రిజిస్ట్రార్‌గా నూతనంగా నియమితులైన సందీప్ కుమార్ గురువారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఉమ్మడి జిల్లా రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరించిన సందీప్ కుమార్‌కు అభినందనలు తెలిపారు. కొత్త బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తిస్తూ, వృత్తిపట్ల అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించిన సేవలను పారదర్శకంగా, నిబంధనల ప్రకారం వేగవంతంగా అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు.

రాంసానిపల్లిలో తేనెటీగల పెంపకం యూనిట్ పరిశీలన

జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి సోమేశ్వర్ రావు

అందోల్, తెలంగాణ మంజీరా న్యూస్ :

ఉద్యాన పట్టు తేనెటిగల యూనిట్ ను సందర్శించి పరిశీలించారు. మండల పరిధిలోని రాంసానిపల్లి గ్రామంలో రైతు పరిపూర్ణ ఏర్పాటు చేసిన తేనెటీగల పెంపకం యూనిట్ ను గురువారం జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి సోమేశ్వర రావు, మండల ఉద్యాన అధికారి సమత పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమేశ్వర రావు మాట్లాడుతూ తేనెటీగల పెంపకం రైతులకు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఇచ్చే మంచి అనుబంధ వృత్తి అని అన్నారు. తేనెటీగల వల్ల పరపరాగ సంపర్కం జరిగి పంటల దిగుబడి 20 నుండి 30 శాతం వరకు పెరుగుతుందని, స్వచ్ఛమైన తేనె ఉత్పత్తితో పాటు మైనం, రాయల్ జెల్లీ వంటి ఉత్పత్తుల ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. రైతు పరిపూర్ణ కృషిని అభినందిస్తూ, ఇతర రైతులు కూడా ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. తేనెటీగల పెట్టె మొత్తం ధర రూ.6వేలు, రూ. 2400లు రాయితీ ప్రభుత్వం అందిస్తుంది. తేనె తీసే యంత్రం ఇతర అనుబంధ పరికరాలకు రూ.8 వేలు, ఆసక్తి గల రైతులు, యువతీ యువకులు, మహిళా సంఘాల సభ్యులు తమ మండల ఉద్యాన అధికారిని లేదా జిల్లా ఉద్యానవన శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు, తేనెటీగల పెంపకందారులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా భవానీ మాత ఊరేగింపు

భక్తుల ఆట, పాట

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో భవాని మాత ఆగమన్ ఊరేగింపు అంగరంగ వైభవంగా కొనసాగింది. గురువారం బ్రాహ్మణ వాడలో శ్రీ దుర్గాభవాని యాత అసోసియేషన్ సభ్యులు రా రాకేష్ గౌడ్ ఆధ్వర్యంలో భవాని మాత ఆగమన్ ఉరేగింపును అంగరంగ వైభవంగా నిర్వహించారు. బస్టాండ్ నుంచి బ్రాహ్మణవాడ వరకు అమ్మవారికి ఘన స్వాగతం లభించింది. మల్లికార్జున మంత్ర్య అప్పాజి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మందిరం వద్ద గంగా శ్రీ దేవి హారతి వైభవంగా జరిగింది. భక్తులు, కౌన్సిలర్ జగన్ తదితరులు కాలనీవాసులు గ్రామస్తులు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ ఎదుట రోడ్డుపై బిఆర్ఎస్, రైతుల నిరసన

24 గంటల విద్యుత్ అందించి పంటలను కాపాడండి

- విద్యుత్ సమస్య తీరే వరకు రైతు పోరాటం ఆగదు బిఆర్ఎస్ పార్టీ, రైతుల డిమాండ్

నిజాంపేట, తెలంగాణ మంజీరా న్యూస్ :

మండల పరిధిలోని ర్యాలమడుగు విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు రోడ్డుపై నిరసన చేపట్టారు. వ్యవసాయానికి సక్ర మంగా విద్యుత్ సరఫరా చేయాలని, తరచూ ఎదురవుతున్న విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవ సాయానికి నాణ్యమైన విద్యుత్ అందడం లేదని, విద్యుత్ సరఫరా లేక చేతి కొచ్చిన పంటలను కాపాడుకోవడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందని, రైతులు తమ పంటలకు నీరు అందిం చేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పంటలు ఎండిపోతుంటే రైతుల బాధలు ప్రభుత్వానికి కనిపించడం లేదా?" అంటూ రైతులు ప్రశ్నించారు. రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం, స్థానిక ప్రజాప్రతినిధులు ఈ సమస్యపై తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ కోతలు, వోల్టేజ్ సమస్యలు, సరఫరాలో అంతరాయాలను వెంటనే పరిష్కరించి రైతుల పంటలను కాపాడాలి అని బీఆర్ఎస్ నాయకులు, రైతులు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

ఓటు కాపాడుదాం... దేశ భవిష్యత్ కు దారి చూపుదాం..!

కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలి-పొరాటమే లక్ష్యం... న్యాయానిదే విజయం..!

-రెండవ రోజు సంఘీభావ దీక్షలో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి దంపతులు

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా (న్యూస్ ప్రతినిధి):

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి మద్దతుగా గత రెండు రోజ్నుగా రాత్రి బహుళ్లు సంఘీభావ దీక్షను టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, సతీమణి నిర్మల జగ్గారెడ్డి దీక్ష చేప ట్టారు. గురువారం జగ్గారెడ్డి దంపతుల దీక్షకు మద్ద తుగా ప్రజా సంఘాలు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు సంఘీభావం తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య, ధర్మపురి సంజయ్, జిల్లా డిసిసి అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, రైతు సంఘాల సభ్యులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల ప్రధాన కమి షనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశ ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని పేర్కొ న్నారు. ఆయన పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు కొన సాగు తుందని స్పష్టం చేశారు. దేశ ప్రజలందరూ రాహుల్ గాంధీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, జగ్గారెడ్డి అభిమానులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

జూరాల రైతులపై కేసులు ఎత్తివేయాలి!

పంటలకు వెంటనే సాగునీరు విడుదల చేయాలి: ఎంపీ డీకే అరుణ

తెలంగాణ మంజీరా న్యూస్ ప్రతినిధి మహబూబ్‌నగర్

జూరాల ప్రాజెక్టు నుంచి సాగునీటి విడుదల కోసం ఆందోళన చేసిన రైతులతో పాటు, రైతుల పక్షాన పోరాడిన వారిపై నమోదైన కేసులను వెంటనే ఉపసంహరించు కోవాలనిఎంపీ డీకే అరుణ డిమాండ్ చేశారు. రైతులపై కేసులు పెట్టడం ద్వారా సమస్య పరిష్కారం కాదని, జూరాల ఆయకట్టు పంటలను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే నీటిని విడుదల చేయాలని ఆమె కోరారు. మహబూబ్‌నగర్‌లో మీడియాతో ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ.. జూరాల ఎడమ, కుడి కాలువల ద్వారా పంటలకు నీటిని విడుదల చేయాల్సిన అవసరం ఉందన్నారు. పంటలకు రెండో తడి అవసరమని, జూరాలలో అందుబాటులో ఉన్న నీటిని ఆలస్యం చేయకుండా సాగుకు విడుదల చేయాలని కోరారు.కర్ణాటక నుంచి నీటిని తీసుకువస్తామని మంత్రులు, ఎమ్మెల్యేలు చేసిన ప్రకటనలపై డీకే అరుణ విమర్శలు చేశారు. కర్ణాటక నుంచి నీరు వచ్చిందన్న ప్రచారంపై స్పష్టత ఇవ్వాలని ఆమె కోరారు. ఇటీవలి వర్షాలతో వచ్చిన నీటిని కర్ణాటక నుంచి విడుదలైన నీటిగా చూపించారని ఆమె ఆరోపించారు.ఇదిలా ఉండగా, సాగునీటి కోసం సెప్టెంబర్‌లో జూరాల వద్ద రైతులు ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. అధికారుల స్పందన లేకపోవడంతో కొందరు రైతులు ఎడమ కాలువ గేట్లు తెరిచి నీటిని విడుదల చేసుకున్నారని, అనంతరం ఇరిగేషన్ శాఖ ఫిర్యాదు మేరకు రైతులపై కేసులు నమోదైనట్లు పోలీసులు వెల్లడించారు.రైతులను భయపెట్టేందుకు కేసులు పెట్టడం సరికాదని ఎంపీ డీకే అరుణ అన్నారు. రైతులపై, రైతుల పక్షాన పోరాడిన వారిపై నమోదైన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.